# మనసున మనస్సై...

సూరంపూడి సుధ

"కొత్తగా కాపురం పెడుతున్నపుడు మరి అవీ ఇవీ సమకూర్చుకోవద్దుటండీ. నేను సామాను సర్దుకుంటాను గానీ ఈ లిస్ట్ తీసుకెళ్ళి కొనగలిగినన్ని కొనుక్కురండి బాబూ! అంతగా మీకు తెలియనివి తర్వాత నేను కొనుక్కొస్తానుగా. ఇప్పుడు మాత్రం వెళ్ళండీ" సరోజ ఎంతో బతిమిలాడగా మెల్లిగా బయలుదేరాడు మాధవ్ తప్పదనుకుంటూ.

అంతకు ముందురోజే ఆ ఇంటో దిగారు సరోజా మాధవ్ వాళ్ళిద్దరికీ పెళ్ళయి. ఎంతో కాలం కాలేదు. పెళ్ళయిన రెండు నెలల్లోనే విజయవాడ నుంచి హైదరాబాద్‌కి ప్రమోషన్ మీద ట్రాన్స్‌ఫర్ అయింది మాధవ్‌కి. ముందుగా వచ్చి ఇల్లు చూసుకుని సరోజను తీసుకొచ్చేశాడు.

సరోజ అందంగానే వుంటుంది. పచ్చగా బొద్దుగా ముద్దబంతిలా వుంటుంది. కానీ మాధవ్‌కి నిర్లిప్తతే. తన స్వప్న తనకి దక్కనపుడు ఎవరైతేనేం అని తల్లిదండ్రులు కుదిర్చిన దూరపు బంధువుల అమ్మాయినే చేసుకున్నాడు. కానీ సరోజకిమాత్రం మాధవ్ అంటే ప్రాణం. మాధవ్‌ని పెళ్ళి చేసుకున్నందుకు తనంతటి అదృష్టవంతురాలు లేదనుకుంటుంది. అదీ మాధవ్‌కి తెలుసు. అయినాసరే తను కోరుకున్న స్వప్న తనకి దక్కలేదని. తనను కోరుకున్న భార్యకి తను దక్కాడని సరోజ అదృష్టం మీద రవంత అసూయ కూడా కలుగుతూ వుంటుంది అప్పుడప్పుడు.

జేబులో పర్స్ పెట్టుకుని లిస్, రెండు సంచులూ తీసుకుని బయలుదేరాడు మాధవ్.

స్వప్నని తలుచుకోని క్షణం లేదు మాధవ్‌కి. అది మనసుకి సంబంధించినంత వరకే. పైకి నలుగురితో కలిసి నవ్వినా సరదాగా తిరిగినా హృదయంలో ఓ మూల స్వప్న ఒదిగే వుంటుంది ఎప్పుడూ. మాధవ్ ఒంటరిగా వున్నాడన్నా, మౌనంగా వున్నాడన్నా స్వప్న ఆలోచనల్లోనో, స్వప్నని మూగగా పిలుస్తోనో వున్నాడనే అర్థం.

ఇప్పుడూ అంతే! బజార్లో నడుస్తున్నాడేగానీ హృదయం నిండా స్వప్న జ్ఞాపకాలే. స్వప్నతో తను గడిపిన రోజులే కళ్ళముందు కదులుతున్నాయి. వాటిని ఎన్నిసార్లు తలుచుకున్నా కొత్తగానే వుంటుంది. తలుచుకున్నకొద్దీ తలుచుకోవాలని వుంటుంది. స్వప్ననీ తలుచుకున్నాచాలు. ఆ అనుభూతి...! ఓహ్ ఏవో లోకాలకి తీసుకుపోతుంది.

ఎలాగో సరోజ ఇచ్చిన లిస్ట్‌లో చాలా అవసరమైనవీ తనకి తెలిసినంతవరకూ తప్పదనుకున్నవీ కొనుక్కుని తీసుకెళ్ళాడు మాధవ్.

ఇంటికి వెళ్ళేసరికి దాదాపు ఇల్లంత సర్దేసింది సరోజ. నడుంచుట్టూ కొంగును దోపుకుని జుట్టు ముడిపెట్టుకుని ఇల్లంతా తనే అయి బొంగరంలా తిరుగుతూ చకచకా పనిచేసుకుపోతూవున్న సరోజని చూస్తుంటే నవ్వొచ్చింది.

"పిచ్చిపిల్ల తనకంటూ ఒక సంసారం ఏర్పడిందనుకునేసరికి ఎంత సంతోషపడిపోతోందో! ఆ సంతోషంలోపడి ఎంత పని చేసుకుపోతున్నా, అలసిపోతున్నా కూడా అలసట అనేది లేనట్లుగానే ముఖం వెలిగిపోతోంది. అల్పసంతోషి. తనే స్వప్న ఆలోచనల్లో పడి సరోజని పట్టించుకోవడంలేదు" జాలేసింది మాధవ్‌కి.

"సరూ పని చేసిచేసి అలసిపోయావుగానీ ఇంక 'రెస్' తీసుకో. రేపటి నుంచి నేను ఆఫీస్‌కి వెళ్ళాలి కనుక ఇవాళ సాయంత్రం సినిమాకి వెడదాం. ఏమంటావ్" నవ్వుతూ అన్నాడు తెచ్చిన సరుకులు పక్కన పెడుతూ.

ఆశ్చర్యంతో ఒక చెయ్యి నడుంమీద, ఒక చెయ్యి గడ్డంకింద పెట్టుకుని నోరు తెరుచుకుని చూసింది.

"ఏమిటలా నిలుచుండిపోయావు సినిమాకి నిజంగానే వెడదాం"

సరోజ వెంటనే బయటికి వెళ్ళి చూసి వచ్చిందీ అర్థంకాలేదు మాధవ్‌కి.

"ఏమిటి బయటికి చూస్తున్నావు?"

"ఇవాళ పెద్ద వర్షం పడే సూచనలేమన్నా వున్నాయా అని అనుమానం వస్తేనూ"

గట్టిగా నవ్వాడు మాధవ్.

"వానాలేదూ వరదాలేదు" అన్నాడు.

"అందుకే ఆశ్చర్యంగా వుంది పెళ్ళయి రెండునెలలు పైన అవుతోంది ఒక్కసారయినా బయటికి వెడదామనిగానీ, సినిమా చూపిస్తానని గానీ అన్నారా? ఎంతసేపూ నేను వాగడమే

**అసలు స్వప్న భర్త ఎలాంటివాడో? స్వప్నని ఎలా చూసుకుంటున్నాడో ఎంత మంచివాడయినా తనని దగ్గరికి రానీయని భార్యని ఎంతకని భరిస్తాడు? స్వప్ననీ లక్ష్యపెట్టకుండా బయట తనకు కావలసిన సుఖాన్ని వెదుక్కుంటున్నాడేమో? స్వప్నని రాచి రంపాన పెడుతున్నాడేమో?**

గానీ మీ అంతట మీరు సరదాగా ఒక్క మాట మాట్లాడారా"

"ఇంతకీ ఏమంటావ్? సినిమా వెడదామా వద్దా! వద్దంటే మానేద్దాం"

"బాబ్బాబు అంతమాటనకండి. ఇన్నాళ్ళకి మీ నోటి ముత్యాలు రాలాయి. వాటిని ఏరుకుని అలంకరించుకోనీండి" బతిమాలుతున్నట్లుగా అని "ఇంక అన్నం వడ్డించేస్తాను రండి" అంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది.

విరక్తిగా నవ్వుకున్నాడు! తను ఎలాగూ మనశ్శాంతిని దూరం చేసుకున్నాడు సరోజ



నైనా చేతనయినంత తృప్తిపరిస్తే కొంతలో కొంత తృప్తి.

* * *

థియేటర్‌కి వెడుతున్నంతసేపూ అన్ని వైపులా చూస్తూ ఏదో ఒకటి అడుగుతూనే వుంది సరోజ. మాధవ్ వివరించి చెబుతూనే వున్నాడు.

"అది సరేగానీ సరోజా సినిమాకి వెడుతున్నాం కదా! ఏ సినిమాకో అడగవేం" ఆశ్చర్యంగా అడిగాడు మాధవ్.

"పోనిద్దురూ ఏదో ఒక సినిమా. మీతో కలిసి వస్తున్నాను. అదే చాలు నాకు" నవ్వుతూ అన్న సరోజ మాటలకి తప్పు చేసినట్లుగా ఫీలయాడు మాధవ్.

సినిమా చూడ్డంలో పూర్తిగా నిమగ్నమయిపోయింది సరోజ. కానీ సినిమా చూస్తున్నా మాధవ్‌కి మాత్రం స్వప్నే గుర్తుకొచ్చింది.

సినిమాలో హీరోయిన్ కారక్టర్ చూస్తుంటే స్వప్న మాటలు గుర్తుకొస్తున్నాయి మాధవ్‌కి.

"మాధవ్ నీ మనసులో ఏ కల్మషమూ లేకుండా నన్ను ముద్దుపెట్టుకున్నా ఏమీ అనుకోను కానీ.... కోరికతో మోహంతో నా కాలి గోరును తాకినా నేనుసహించలేను. ఆ స్పర్శని కూడా భరించలేను. ఇంకెప్పుడూ ఇలా ప్రవర్తించకు" సీరియస్‌గా నిక్కచ్చిగా అంటున్న స్వప్న మాటలకి ఆ పరిస్థితిలో తాను తెల్లబోయాడు.

నిజమే ఆరోజు.... తప్పు తనదే. తనకెంతో ఇష్టమయిన స్వప్న అందానికి మారురూపుగా—ఆరోజు.... స్వప్న పుట్టిన రోజు నాడు కనిపించేసరికి నిజంగానే తన కళ్ళకి పొరలు కమ్మాయి. ఎన్ని ఏళ్ళుగానో తెలిసిన స్వప్న ఆరోజు కొత్తగా కనిపించింది తన దృష్టికి.

"ఎంత అందంగా వున్నావు స్వప్నా!" తనన్న మాటలకి—

"థాంక్స్" అంది స్వప్న.
చేతిని అందుకుని ముద్దు పెట్టుకున్నాడు.
నవ్వింది స్వప్న "ఏం పనిమాధవ్" అంటూ.
ఆ నవ్వుచూసి తను స్వప్నని తప్పుగా అంచనా వేశాడా? ఏమో తనలో నిజంగానే ఏమయిందో! స్వప్న ముఖం దగ్గరగా వెళ్ళింది తన మొహం. అంతే!

స్వప్న అరచెయ్యి తన చెంపని బలంగా తాకింది.

చెంపని రాసుకుంటూ తలదించుకున్నాడు తను. అప్పుడే అంది ఆ మాటల్ని.

నాలుగు రోజులపాటు స్వప్నకి ముఖం చూపించలేకపోయాడు తను. స్వప్నని తప్పించుకుతిరిగాడు.

"మాధవ్ కోపంవచ్చిందా?" అంటూ నాలుగురోజుల తర్వాత వచ్చిన స్వప్ననిచూసి సిగ్గుపడ్డాడు తను. తనని ఎన్నో విధాలుగా ఓదార్చింది. తర్వాత చెప్పింది.

తనకి 'ఆ రకం' సంబంధం అంటే అసహ్యం. "మాధవ్ నువ్వంటే నాకెంతో యిష్టం. అలా అని నువ్వు హద్దుమీరి ప్రవర్తించావో నీ ముఖంకూడా చూడను" అని హెచ్చరించింది.
మాటల సందర్భంలో మరోసారి—
"నాకు పెళ్ళి జరిగేలోపున ప్రాణంపోతే బాగుండును. పెళ్ళి చేసుకుని నా అభిప్రాయాలతో అసహ్యాలతో మరొకర్ని బాధపెట్టేకంటే చేసుకోకుండావుంటేనే నయం. కాని పెళ్ళి చేయడం మానరుగా" అంది. ఇలాంటిమాటలు అప్పుడప్పుడు అంటూనేవుండేది.
అలాంటి 'స్వప్న' తన కళ్ళముందే పెళ్ళి చేసుకుని వెళ్ళిపోయింది సంవత్సరంక్రితం. ఎలావుందో? తనకిష్టంలేని వైవాహికజీవితాన్ని ఎలా గడుపుతోందో?
అసలు స్వప్న భర్త ఎలాంటివాడో? స్వప్నని ఎలా చూసుకుంటున్నాడో? ఎంత మంచివాడయినా తనని దగ్గరికి రానీయని భార్యని ఎంతకని భరిస్తాడు? స్వప్నని లక్ష్యపెట్టకుండా ఇష్టం వచ్చినట్లు బయట తనకు కావసిన సుఖాన్ని వెదుక్కుంటున్నాడేమో? తనకి అనుకూలంగా లేని స్వప్నని రాచిరంపాన పెడుతున్నాడేమో?
సినిమా కాదుగా ఎలాగో ఒకలా ఇద్దరూ కలిసి కథ సుఖాంతం అవడానికి?
"స్వప్నా! ఇప్పుడు ఎలా వున్నావ్?"
కణతలు నొక్కుకుంటున్న మాధవ్ "వూఁ సినిమాలోనూ ఆలోచనలే" సరోజ అంటున్న మాటలకి తేరుకున్నాడు. అందరూ బయటికి వెళ్ళిపోతున్నారు. సరోజ విలుచుని మాధవ్ వంక నిశితంగా చూస్తోంది.
మాధవ్ సరోజను చూసి నవ్వబోయాడు నవ్వురాలేదు. సీరియస్‌గా చూస్తున్న సరోజకి మాత్రం మాధవ్ అవస్థ చూసి నవ్వువచ్చింది. 'హమ్మయ్య' అనుకుని లేచి సరోజతోపాటు బయటికి నడిచాడు.
"అరే మాధవ్! ఇక్కడున్నావేమిటి? విజయవాడనుంచి ఎప్పుడొచ్చావ్?"




### ఆడ నర్సులు

"మీ డాక్టర్ ఆడ నర్సులను ఆసుపత్రిలో చేర్చుకోడటగా!" అడిగాడు రంగా, రాముని.
"అవును, నర్సులను మా డాక్టర్ ప్రేమిస్తాడు. కానీ వాళ్ళు పేషెంట్లను పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతుంటారు...." చెప్పాడు రాము.
—వి. నారాయణమూర్తి (కడప)

వులిక్కి పడి చూశాడు ఆశ్చర్యమేసింది.
స్వప్న తమ్ముడు రాజేష్.
తన ట్రాన్స్‌ఫర్ విషయం చెప్పి సరోజని పరిచయం చేశాడు. ఏమిటి "నీ ఇంజనీరింగ్ అయిపోయిందా లేదా? నువ్వు మాత్రం ఇక్కడెందుకున్నావు? అందరూ బాగున్నారా" రాజేష్‌ని వెంటవెంటనే అడిగాడు మాధవ్ స్వప్న గురించి కూడా చెపుతాడేమోననే ఆశతో.
"ప్రిపరేషన్ హాలిడేస్‌కి ఇక్కడికి వచ్చాను. స్వప్న ఇక్కడే వుంటోంది తెలుసా? వాళ్ళింట్లోనె వుంటున్నాను. ఇదిగో బావగారి విజిటింగ్ కార్డు, అడ్రసు. రాకూడదూ! సరోజగారిని తీసుకుని" అంటూ విజిటింగ్‌కార్డు తీసి ఇచ్చాడు.
'సరే సరే పొద్దుపోయింది. వస్తాం. వుంటావుగా కొన్నాళ్ళు!' అంటూ థియేటర్ బయటికి వచ్చాక రాజేష్‌ని ఇంకా మాట్లాడనీయకుండా ఇంటిదారి పట్టాడు.
"స్వప్న అంటే విజయవాడలో మీ ఇంటి పక్కన వుండే భాస్కర్‌రావుగారి అమ్మాయి కదూ!" అంది సరోజ.
"వూఁ నీకెలా తెలుసు?"
"ఎప్పుడో మీ అక్కయ్య పెళ్ళికి వచ్చినప్పుడు చూశాను. చాలా పెద్దజుట్టు అనుకుంటాను. బాగా గుర్తు. నేను అప్పటికి చాలా చిన్నదాన్ని. అంతజుట్టు నాకుంటే సవరం లేకుండా చక్కగా పూలజడ వేసుకునే దాన్నని కూడా అనుకున్నాను" నవ్వుతూ అప్పటి విషయాన్ని చెప్పింది సరోజ.
"వూఁ(హూ" పైకి నవ్వాడుగానీ ఇప్పుడు ఆ

ముగ్గు —రమ





### హేట్స్

హాలీవుడ్‌లో తాము పీకలదాకా మద్యం సేవించలేదని నిరూపించడానికి ఈ వాక్యాలని స్పష్టంగా చెప్పగలగాలి.

"హెడ్డా హోప్పర్ హేడ్ ఎహోర్డ్ ఆఫ్ హూటెడ్ హేట్స్. ఎహోర్డ్ ఆఫ్ హూటెడ్ హేట్స్ హేడ్ హెడ్డా హోప్పర్'

—కిషన (హైద్రాబాద్)

అమ్మాయే నీ భర్త హృదయం నిండా నిండి వుండి నీకు భర్త అనురాగాన్ని సంపూర్ణంగా అందించకుండా అడ్డుపడుతోంది సరోజా" అనుకున్నాడు బాధగా.

"అబ్బ చాలా అలసటగావుందండి. త్వరగా తినేసి పడుకుందాం. మళ్ళీ మీరు రేపటి నుంచి ఆఫీస్‌కి వెళ్ళాలి. పొద్దున్నే లేవాలి కూడాను. నిద్రముంచుకొస్తోంది" అంటూ ఇంటికి రాగానే పనిలో దూరబడింది సరోజ.

ఆ రాత్రి నిద్ర పట్టలేదు మాధవ్‌కి. "స్వప్నని చూడాలి ఎప్పుడు?" ఇదే ధ్యాస.

ఎలాంటి పరిస్థితిలో వుంటుందో? కళ్ళలో కాంతికి బదులు నిర్లిప్తతను చూడదుకదా? తనని చూడగానే స్వప్న కళ్ళు వెలిగి పోతా యేమో? ఇన్నాళ్ళూ ఎవ్వరికీ చెప్పుకోలేని బాధలు అన్నీ తనకి చెప్పుకుని సేద తీర్చు కుంటుందేమో?

స్వప్నకి ఏ మాత్రం ఆనందాన్ని తృప్తిని కలిగించినా తను ధన్యుడయినట్టే.

అసలు స్వప్న చేజేలారా తన జీవితాన్ని నాశనం చేసుకుంటోందో ఏమో? తను స్వప్నని ఓదార్చాలి. భర్తకు అనుకూలంగా వుండమని నచ్చ చెప్పాలి. స్వప్న భర్తని కూడా 'స్వప్నని అర్థం చేసుకుని స్వప్నతో అన్యోన్యంగా వుండేట్లు కన్విన్స్ చేయాలి.

తన వల్ల స్వప్న జీవితం బాగుపడితే తన కెంత తృప్తి. స్వప్నా నువ్వు సుఖంగా వుండాలని మనసారా కోరుకుంటున్నాను."

* * *

మాధవ్ రెండురోజుల తర్వాత రాజేష్ ఇచ్చిన అడ్రస్ పట్టుకొని స్వప్న ఇల్లు వెతుక్కుంటూ వెళాడు. ఏదో గొప్ప ఫీలింగ్. స్వప్న కష్టాలో వుంటుంది. తను వెళ్ళి ఓదారుస్తాడు. ఆ కష్టాలన్నీ తీరుస్తాడు. స్వప్న రోజూ తన పేరు చెప్పుకుని హాయిగా వుంటుంది. స్వప్నని ఆదుకుంటాను. అన్న ఫీలింగే ఇంత గొప్పగా వుంటే అనుకున్నది చేయగలిగితే ఇంకెంతఆనందంగా వుంటుందో!

ఇలా ఆలోచిస్తూనే స్వప్న ఇంటికి వచ్చాడు "ఎంత చక్కగా వుంది స్వప్న ఇల్లు?" ఇంటి ముందు చిన్న కాంపౌండ్. పూలమొక్కలు. ఎంత నీట్‌గా వుందో. ఇంటిని చూచి ఇల్లాలిని చూడమన్నారు' అందుకే. కానీ లోపల ఎన్ని కలతలున్నా స్వప్న ఇంటిని ఎంత చక్కగా వుంచిందో' అనుకుంటూ కాలింగ్ బెల్ నొక్కాడు. రెండు నిమిషాలలో తలుపులు తెరుచుకున్నాయి. ఆత్రంగా చూచిన మాధవ్ షాక్ తిన్నటయాడు.

ఎదురుగా స్వప్న. కానీ షాక్ తిన్నది అందుకుకాదు. తన ఊహకి పూర్తిగా వ్యతిరేకంగా అందంగా. నిండుగా. కళకళలాడుతూ.... చేతిలో రబ్బరు బొమ్మలాంటి పాపతో స్వప్న ఆశ్చర్యపోతూ సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ నిలుచునివుంది.

"మాధవ్! ఎంతకాలమయింది నిన్ను చూసి" కళ్ళలో సన్నటి నీటి పొర. మాధవ్ చేతినందుకుని 'రా మాధవ్' అంటూ లోపలకి తీసుకెళ్ళి సోఫాలో కూర్చోబెట్టి తనూ పక్కనే కూర్చుంది.

"మా పాప ప్రదీప్తి" అంటూ మాధవ్‌కి అందించింది. పాపనెత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు.

"ఏమిటి! నా నోరు పెగలదేమిటి? స్వప్నతో మాట్లాడలేకపోతున్నానేమిటి? ఏమయిందినాకు?'

అనీజీగా ఫీలవుతున్నాడు మాధవ్.

"మాట్లాడవేం మాధవ్! ఎలా వుంది పాప" నవ్వుతూ అడిగింది స్వప్న.

"ఇన్నాళ్ళకి నిన్ను చూసిన ఆనందంతో మాటలు రావడం లేదు. అంతే. పాపకేం బంగారు బొమ్మలా వుంది." అన్నాడు ఎలాగో గొంతు పెగుల్చుకుని.

"సర్లే వుండు" అంటూ లేచి వెళ్ళి కాఫీ కలుపుకొచ్చింది "ఇదిగో పాపని ఇలా తే" అంటూ కప్పు టీపాయ్ మీదుంచి పాపని అందుకుంది. ఆయనకి . ఫోన్ చేస్తానుండు" అంటూ ఫోన్ రింగ్ చేసింది.

"హలో! నేనండీ! మాధవ్ అని చెప్పానే!


ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, బెడ్ రూమియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు — వగైరాలకు
విజయ షోరూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
U.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట విజయవాడ-2.




సరముల బలహీనత,
గు ప్తరోగములకు ఉత్తమ
చికిత్స: సుఖదాంపత్య
జీవితమునకు, సుఖదీర్ఘ
ధర్మవాళీధులకు సంప్ర
దించండి. 40 సం॥ ల
అనుభవం గల ప్రఖ్యాత
సెక్స్ వైద్యులు.
Dr B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)
ప్రతినెల నెల్లూరు – అజంతా లాడ్జిలో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు.
ఆశా క్లినిక్
విజయటాకీస్ వద్ద, విజయవాడ—2



B. E.
ప్రవేశ పరీక్షలకు
అత్యుత్తమ కోచింగ్,
జనవరి 1 నుండి క్లాసులు
ప్రారంభమవుతున్నాయి.
సంప్రదించండి:
సమతా స్టడీ సర్కిల్
రామ్‌కోటీ చౌరస్తా:
హైద్రాబాద్—1
Phone: 56318

ఆ అతనే ఇప్పుడే ఇంటికి వచ్చాడు. మొన్న మా తమ్ముడు చెప్పాడు అడ్రస్ ఇచ్చానని....

ఇంకా ఏవేవో మాట్లాడి త్వరగా ఇంటికి రమ్మంది భర్తని. మాధవ్‌లో ఏదో తెలియని జెలసీ! 'స్వప్న ఎంత చిలిపిగా ఎంత ఆప్యాయంగా మాట్లాడుతోంది భర్తతో? ఇంత సంతోషంగా వుందా? వీళ్ళు ఇంత అన్యోన్యంగా వున్నారా? తనుఎలా వూహించాడు? ఏం చూస్తున్నాడు?

అసలు స్వప్న కాపురంలో ఏ కలతలూ లేవన్నమాట. ఎందుకో స్వప్న ఇంతహాయిగా వుందనుకుంటే మనసొప్పటంలేదేమిటి?'

మాధవ్ స్వప్న ఇంట్లో ఎలా గడిపాడో, స్వప్న భర్తతో ఎలా మాట్లాడగలిగాడో, తిరిగి ఇంటికి ఎలా వచ్చిపడ్డాడో అతనికే తెలియదు.

'ఇన్నాళ్ళూ స్వప్న గురించి ఇంతగా మథన పడుతూంటే ఏ చీకూ చింతా లేకుండా ఇంత హాయిగా వుందా!' మాధవ్ ఆలోచనలన్నీ ఈ విధంగానే వున్నాయి.

మామూలుగా సరోజ ఏం పలకరించినా నిర్లిప్తంగా సమాధానాలు ఇచ్చే మాధవ్ ఇప్పుడు సరోజమీద చిరాకు పడటం మొదలెట్టాడు. ఏమీ అర్థంకాని అయోమయంలో పడింది సరోజ.

ఒకరోజు 'స్వప్నా వాళ్ళింటికి రమ్మన్నారు కదా రాజేష్. సరదాగా వెడదామండీ!" అని సరోజ అన్న మాటలకి ఇంతెత్తున లేచాడు మాధవ్.

"నన్ను విసిగించకు. అడ్రస్ నీ ముఖాన పడేస్తాను. నీ ఇష్టమైతే వెతుక్కుంటూ వెళ్ళు" అన్నాడు వాళ్ళమండి. చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయింది సరోజ.

* * *

మాధవ్ 'స్వప్న ఇంటికి' వెళ్ళివచ్చిన పది రోజులకి ఒక వుత్తరం వచ్చింది. స్వప్నదగ్గర నుంచి వచ్చిన ఆ వుత్తరం చూసి ఆశ్చర్యపోయాడు మాధవ్.

"స్వప్న తనకి ఉత్తరం వ్రాసిందా! ఏం వ్రాసింది? అప్పుడు చెప్పలేని మాటలు ఇలా తెలపాలనుకుందా? కవర్ విప్పి చదవడం మొదలెట్టే లోపున ఎన్నెన్నో రకాల ఆలోచనలు ముసురుకున్నాయి మాధవ్‌ని. ఆత్రంగా చదవడం మొదలెట్టాడు.

మాధవ్........

కోపంగా వుందా? నీకు కోపంగా వుందని నాకు తెలిసినందుకు ఆశ్చర్యంగా కూడా వుంది కదూ!

పిచ్చి మాధవ్! నాకు తెలియదనుకున్నావా? నీలోని వూహలు ఆలోచనలు. నువ్వు పెదవి విప్పకపోయినా నీ స్నేహితురాలినయిన నాకు తెలియదూ

నీ మనస్తత్వమేమిటో నీ బలహీనతలు ఏమిటో నాకు తెలుసు మాధవ్! మా యింటికి వచ్చి నన్నుచూసి నువ్వు ఏమనుకున్నావో నేను గ్రహించగలను.

"ఆడమగ సంబంధమంటేనే అసహ్యించుకునే స్వప్న ఇంత ఆనందంగా పిల్లను కని హాయిగా తృప్తిగా వుందా? ఎలా వుండగలిగింది" అని కదూ నీ సందేహం.

నిజమే ఆనాడు అలాగే చెప్పాను నీకు ఎందుకో తెలుసా? నువ్వు నాకన్నా చిన్నవాడివి. కానీ నీలో రేగే భావాలు మాత్రం పెద్దపెద్దవి. నేనంటే నీకు అభిమానమే. కాదనను. నువ్వంటే కూడా నాకు తగని ఇష్టం.

ఒక మంచి ఫ్రెండ్‌గా ఏ దాపరికమూ లేకుండా అన్ని విషయాలు చర్చించేదానిని నీతో. అదీ ఎందుకంటే నా కన్నా చిన్నవాడివి కదాఅన్న ధైర్యం. నేను నీతో అంత చనువుగా మాట్లాడినా, మీ యింట్లోనూ మా యింట్లోనూ ఎవరూ ఏమీ అనుకోరనే భావం. అసలు నాకంటే చిన్నవాడివైన నీకు నా మీద పడకూడని దృష్టి పడదనే నమ్మకం. అందుకే అంత చనువుగా వుండేదానిని నీతో. నా కష్టమూ సుఖమూ అన్నీ నీతో చెప్పుకోవాలనిపించేది. నన్ను అభిమానించే ఒక ఆత్మీయుడుగా అనిపించేవాడివి నాకు.

అలాంటి నీలో అప్పుడప్పుడు ఏవేవో వికారాలు కనిపించేవి. నాకు బాధనిపించేది.

చూడు మాధవ్! మనకి నచ్చని విషయాన్ని మొగ్గలోనే తుంచేస్తే నయంకదూ! మనిద్దరికీ ఒకరంటే ఒకరికి ఇష్టం వున్నంత మాత్రాన ఒకటి కాలేము. తెగించి పెళ్ళి చేసుకోలేము. నా మీద నీకున్న అభిమానంవల్ల నువ్వు మాట్లాడే ప్రతిమాటకి ప్రతిచేష్టకీ నేను సమ్మతిస్తే! ఏమీ! కొన్నాళ్ళకి నా మనసు కూడా ఎటు తిరుగుతుందో చెప్పలేము.



## ఆశీర్వాదం

ఎడిటర్‌గారి కుమార్తె వివాహం జరిగింది.

వధూవరులు ఆయన ఆశీర్వాదం కోసం వచ్చారు.

"మాస పత్రిక, అనుబంధ నవలల్లా కలిసి జీవించండి...." ఆశీర్వదించారు ఎడిటర్‌గారు.

—వి. నారాయణమూర్తి (కడప)


మా పాఠకులకు ప్రత్యేకం

యుగయుగాలుగా తరతరాలుగా పవిత్రమైన ప్రేమకోసం పరితపిస్తూ—వాస్తవ జగత్తులో మగవాడి ప్రాక్టికల్ అవుట్ లుక్‌తో ఢీకొని బిత్తరపోయే ఆడది పాపం పిచ్చిది!

ఆడదానికి మరో పేరు

డా. సి. ఆనంద రామం

తరతరాల ఆడదాని కథలు వచ్చేవారమే ప్రారంభం!



## ఎలా ?

రెండో తరగతి విద్యార్థులకి 16 ఎమ్.ఎమ్. సినిమావేసి చూపించారు లేబరేటరీలో.

కోడి గుడ్డుని పొదగడం, అందులోంచి కోడిపిల్ల రావడం ఆ సినిమాలో ప్రధాన అంశం.

ఆ సినిమా చూశాక ఆరేళ్ళ గోపి టీచర్‌ని అడిగాడు.

"ఆ కోడిగుడ్డులోకి కోడిపిల్ల ఎలా వెళ్ళిందండి?" అని.

—కిషన (హైదరాబాద్)

ఇలాంటి ఎటూ కాని పరిసితిలో జీవితాన్ని కాలానికి వదిలేసే కంటే ఏదో ఒక నిర్ణయంతో కాలాన్ని జీవితానికి అనుగుణంగా మలుచుకుంటే ఇద్దరికీ మంచిదికదూ!

అదీకాక పెళ్ళికిముందు ఎలాంటి పరిస్థితులకో అసహ్యమైన బలహీనతలకు లోనై ఎటువంటి తప్పు చేసినా జీవితాంతం భర్తతో తృప్తిగా జీవించడానికి అంతరాత్మ ఒప్పుకుంటుందా! నా భర్తకునేను పవిత్రంగా అంకితమవ్వాలని నా వుద్దేశం.

అందుకే అలా ప్రవర్తించేదాన్ని. నీలో కలిగే వూహలనీ భావాలనీ మెల్లిగా అణచివేయాలనే అలా మాట్లాడే దానిని. నన్నునేనే కాదు నామీద నమ్మకం ఉంచుకున్న నా తల్లిదండ్రులనికూడా అవమానించడం నాకిష్టంలేదు.

అర్థమయిందికదూ! ఈసారి మళ్ళీ మా యింటికి రావాలి నువ్వు. ఒంటరిగాకాదు సరోజతో కలిసి సరేనా....

ఇట్లు....స్వప్న" అప్పటిదాకా లెటర్ చదవడంలో నిమగ్నమయిన మాధవ్ సరోజ మాటలువిని చప్పున వెనక్కి తిరిగాడు.

'సారీ' అంది సరోజ నవ్వుతూ తనతోబాటు సరోజకూడా లెటర్ అంతా చదివిందన్న మాట.

"అది చెప్పవలసిందినేను సరూ" అన్నాడు తలదించుకుని.

"నేనొకటి చెపుతాను వింటారా? మీరంటే నాకు ప్రాణం. మీ మీద నాకెటువంటి అనుమానమూ లేదు. మీరు నిజంగా తప్పుచేసినా మీ మీద వుండే ప్రేమవల్ల అది అంతపెద్ద తప్పుగా అనిపించదు నాకు.

"ఒక్క విషయం ఆలోచించండి మనం ప్రేమించే వాళ్ళ దగ్గరకన్నా మనని ప్రేమించే వాళ్ళ దగ్గరే మనకి ఎంతో తృప్తి హాయి దొరుకుతాయి. ఆ ప్రేమలో సర్వం మర్చిపోవచ్చు. నన్ను అర్థంచేసుకుంటే ఇంతకన్నా నేనేమీ చెప్పక్కర్లేదు" అంటూ తన పక్కనే తలదించుకుని కూర్చునివున్న సరోజ వొళ్ళో నవ్వుతూ తల పెట్టుకున్నాడు.

సరోజ మాటల్లోని అర్థాన్ని ఆమె ప్రేమలోని తియ్యదనాన్ని తలుచుకుంటూ....

"స్వప్నా నన్ను ఏతప్పూ చేయనీయకుండా స్వచ్ఛంగా నా సరోజకి అప్పగించినందుకు థాంక్స్. మెనీమెనీ థాంక్స్" మనస్ఫూర్తిగా అనుకున్నాడు మాధవ్. *

దేవుళ్ళు!

